# పత్రికా ప్రకటన

తేది.26.06.2018.

# బడికి పంపాల్సిన ప్రాయంలో - బాలుడితో నేరాలు చేయించిన మారు తండ్రి అరెస్ట్

***అతని వద్ద నుండి సుమారు రూ.12 లక్షల విలువైన బంగారం స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

చిన్న వయస్సు నుండి తల్లిదండ్రుల నిరాధరణకు, నిర్లక్ష్యానికి గురై అలాగే ఊహ తెలియని వయస్సులో సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణంగా చిన్న తనం నుండి తెలిసి తెలియన వయస్సులో చిన్న చిన్న దొంగతనాలు చేస్తున్నాడు అని తెలిసికూడా మందలించకుడా దొంగిలించి తెచ్చిన సొత్తును తీసుకుని వారి అవసరాలకు వాడుకోవడం వలన ఆ చిన్న చిన్న దొంగతనాలే ఇళ్ళ దోపిడీకి పాల్పడే నేరస్థునిగా మారడానికి గల కారకులైనారు.

ఈ క్రమంలో ది.26.06.2018న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, గవర్నర్‌పేట, రాజగోపాలాచారి వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని మరియు ఒక మహిళను అదుపులోకి తీసుకుని విచారించగా గడచిన రెండు సంవత్సరాలకాలంలో తమ 13 సంవత్సరాల కుమారుడుని వారి స్వార్ధంకోసం, వారు చేసిన అప్పులు తీర్చుకొను నిమిత్తం దొంగతనాలకు ప్రేరపించి, చిన్న తనంలో తెలిసి తెలియన వయస్సులో, చదువుకోవాల్సిన వయస్సులో చిన్న తనంలో తన తండ్రి చనిపోవడం వలన తన తల్లి జీవనం గడపడానికి ఆర్ధికంగా సరైన ఆదారం లేక పోవడంతో తన తల్లి వేరే వ్యక్తితో ఉంటూ తన కుమారుడిన పట్టించుకోక పోవడం వలన చిన్న చిన్న నేరాలలు చేస్తూ పెద్ద నేరాలు చేయడం ప్రారంభించినాడు. ఆ బాలుడు ఆవిధంగా విజయవాడ నగరంలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-4 నేరాలు, కొత్త పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 నేరాలు, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 నేరం మొత్తం-7 ఇళ్ళ దొంగతనం నేరాలకు పాల్పడినట్లు వెల్లడి అయ్యినది.

**అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :**

1) పశ్చిమ గొదావరి జిల్లా, నల్లజర్ల(మ) దూబచర్ల గ్రామానికి చెందిన తానెం యేసు పాదం(40)

విచారణలో... పై నేరస్తుడైన యేసు పాదం పశ్చిమ గొదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్ల ప్రాంతానికి చెందిన యేసు పాదం కొబ్బరి బొండాలను పశ్చిమ గోదావరి జిల్లా వివిధ ప్రాంతాలలో సేకరించి వాహనం ద్వారా విజయవాడ పరిసర ప్రాంతాలలో కొబ్బరి బొండాల వ్యాపారం చేయువారికి చేరవేస్తాడు. యేసు పాదం తన భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉండగా కొబ్బరి బొండాల వ్యాపారం చేయు క్రమంలో విజయవాడ వస్తున్న యేసు పాదంకు విజయవాడ విధ్యదరపురంకు చెందిన మరో మహిళతో సంబంధం పెట్టుకున్నాడు. సదరు మహిళకు వివాహము అయ్యి ఒక కుమారు ఉండగా తన భర్త చనిపోగా సదరు యేసు పాదంతో సంబంధం పెట్టుకొనగా వారిద్దరికి ఒక మగపిల్లవాడ జన్మించడం జరిగింది.

(మిగతాది రెండవ పేజీలో...)

ఈ క్రమంలో కొబ్బరి బొండాల వ్యాపారంలో నష్టాలు రావటం, రెండు కుటుంబాలను పోషించడం కష్టగా మారటం మరియు చెడువ్యసనాలకు పాల్పడటం వలన తను సంపాదించిన సంపాదన తన రెండు కుటుంబాలను పోషించడం కష్టం అవ్వడం వలన తేలికగా డబ్బులు సంపాదించాలని అనుకుంటున్న సందర్భంలో తన రెండవ భార్య పెద్ద కుమారుడు చిన్న చిన్న దొంగతనాలు చేస్తుండటం గమనించి దానిని ఆసరాగా తీసుకుని దొంగతనాలు చేయవద్దు అని చెప్పాల్సిన తండ్రి దొంగతనాలకు ప్రేరేపించడంజరిగింది.

ఈ నేపథ్యంలో తన రెండవ భార్య పెద్ద కుమారుడు తను ఉంటున్న ప్రాంతంలో పగటి పూట తిరుగుతూ పిల్లలతో అడుకుంటూ తాళాలు వేసిన మరియు తాళాలు వేసి వెళుతూ వేరే చోట పెట్టిన వారి తాళాలను నిసితంగా గమనిస్తూ ఎవరికి అనుమానం రాకుండా దొంగతనానికి పాల్పడగా, ఆ దొంగిలించిన సొత్తును యేసుపాదానికి ఇవ్వగా సదరు దొంగ సొత్తును వివిద ఫైనాన్స్ కంపినీలలో తాకట్టు పెట్టడం జరిగింది. ఈ విదంగా గత రెండు సంవత్సరాలలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-4 నేరాలు, కొత్త పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో-2 నేరాలు, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 నేరం మొత్తం-7 ఇళ్ళ దొంగతనం పాల్పడి ఆ దొంగిలించి సొత్తును తన మారుతండ్రికి ఇవ్వడం జరిగింది.

ఈ క్రమంలో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం, కొత్తపేట, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్‌లలో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారికి అందిన పక్కా సమాచారం మేరకు ది.26.06.18న విజయవాడ, గవర్నర్‌పేట, రాజగోపాలాచారి వీధిలో అనుమానాస్పదంగా తచ్చాడుతున్న యేసుపాదంను అరెస్ట్ చేసి, అతని వద్దనుండి సుమారు రూ.12 లక్షలు విలువ చేసే బంగారు వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--